31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 28 డిసెంబర్ 2025 పేజీలు : 8

## నేనే రాజు నేనే మంత్రి...

- నిర్లక్ష్యంగా పాఠశాల విధులు
- విద్యార్థులపై కక్ష సాధింపు చర్యలు
- విద్యార్థులను పాఠశాల బహిష్కరిస్తున్న వైనం
- మొక్కుబడిగా స్టడీ అవర్ నిర్వహణ




చురకలు విలేకరి, ధర్మపురి, డిసెంబర్ 27 : తల్లిదండ్రుల తర్వాత స్థానం గురువులది గురువుల స్థానంలో ఉండి విద్యార్థులను సక్రమార్గంలో నడుపుతూ వారికి విద్యాబుద్ధులు నేర్పించాల్సిన అధ్యాపకు రాలు విద్యార్థులపై కక్ష

2లో

# ఎన్నికలేమో స్వతంత్రం, గెలిచాక రాజకీయరంగు



చురకలు, విలేఖరి, వెల్గటూర్, డిసెంబర్ 27 : రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలు ముగిసి కొత్త సర్పంచులు కొలువు దీరారు. సర్పంచులు రాజకీయాలకు అతీతంగా గ్రామాలను అభి వృద్ధి చేయాలన్న ఉద్దేశంతో పార్టీలకు అతీతంగా ఎన్నికలు నిర్వహించినప్పటికి వివిధ పార్టీల్లో కొనసాగిన వ్యక్తులు సర్పం చులుగా పోటీచేయడం వారికి ఆయాపార్టీలు మద్దతు పలకడం కొన్నిచోట్ల అధికార పార్టీ వ్యక్తులు, మరికొన్ని చోట్ల ప్రతిపక్ష పార్టీలకు చెందిన వారు సర్పంచులుగా గెలుపొందిన విషయం తెలిసిందే, ప్రస్తుతం అధికారపార్టీకి చెందిన సర్పంచు లకు ఎలాంటి ఇబ్బంది లేదు, కాని ప్రతిపక్ష పార్టీల్లో కొనసాగి సర్పంచులుగా గెలుపొందిన కొంతమంది నూతనసర్పంచు ల్లోఇబ్బందికరపరిస్థితి నెలకొంది. వారికి రాజకీయ పార్టీల రంగు పులమడంతో కొన్నిగ్రామాల్లో కొత్త "పంచాయతీ"మొదలైంది. సర్పంచ్ ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా పోటీచేసే అభ్యర్థుల కు గ్రామంలోని అన్నిపార్టీల కు చెందిన అన్నివర్గాల ప్రజలు ఓ మంచి అభ్యర్థికి ఓట్లువేసి గెలి పించుకోవడం సహజం,గెలిచిన సర్పంచ్ గ్రామ ప్రథమపౌరుడిగా గ్రామ ప్రజలందరి సంక్షేమంతో పాటు గ్రామ అభివృద్ధికి పాటు పాడాల్సిన అవసరం ఉంటుంది. ఇది జరగాలంటే అధికారంలో ఉన్న ప్రజాప్రతినిధులసహకారం ఎంతైనా అవసరం ఉంటుంది. ప్రతిపక్ష పార్టీల మద్దతుతో గెలిచిన సర్పంచులు అధికారం లో ఉన్న ఎమ్మెల్యే, మంత్రుల వద్దకు మర్యాదపూర్వకంగా వెళ్లి కలిసి గ్రామ అభివృద్ధికోసంతమ విధులు నిర్వహించుకోవాల్సిన అవసరంఉంది,కానివీరువెళ్ళరు ఒకవేళ వెళితే తమ మద్దతుతో గెలిచి ఎలా వెళతావన్న ఆరోప ణలు తమ పార్టీవ్యక్తం చేస్తుంది. తమనుకలవడంలేదన్న అక్కసుతో అధికారపార్టీ వారు వీరికి సహకరించకుండా,సరైన ప్రాతిని ధ్యం కల్పించక పోవడంతోపాటు అక్కడున్న తమ పార్టీ నాయకు లకు ప్రభుత్వ పథకాల అమలు లో ప్రోత్సాహిస్తుంటారు. దీనితో ప్రతిపక్ష పార్టీల సర్పంచ్ లు ఇబ్బందిపడే పరిస్థితి ఉంది. పార్టీలకు అతీతంగా ఎన్నికల్లో పోటీచేసిగెలిచిన సర్పంచులకు అన్నివర్గాలను కలుపుకుపోయి గ్రామ అభివృద్ధి జరిగేలా స్వేచ్ఛ కల్పించాలితప్పవారికిరాజకీయ రంగు పులిమి ఆపార్టీ, ఈపార్టీ అంటూ ముద్రవేసి అభివృద్ధికి ఆటంకం కలిగించకూడదు. పార్టీలకు అతీతంగా జరిగిన ఎన్నికల్లో గెలిచిన సర్పంచులు బాజాప్త ఆ పార్టీ,ఈపార్టీ అనే బేధం లేకుండా అందరితో కలిసి గ్రామఅభివృద్ధికోసంకృషిచేయడం తమ విధిగా బావించాలి. పార్టీల ప్రమేయంలేకుండా, అన్ని వర్గాల ప్రజలు ఎన్నుకొన్న సర్పం చులకు పార్టీల రంగు వేయడం విచారకరం. ప్రధానపార్టీలుసైతం పార్టీలకతీతంగా ఎన్నికైనప్పటికీ తమ పార్టీవారు ఇంతమంది గెలిచారు,అంతమంది గెలిచార ని చెప్పుకోవడం విడ్డూరం. దేశ అభివృద్ధికి గ్రామాలే పట్టుకొమ్మ లు అంటూనే రాజకీయాలతో భ్రష్టుపట్టిస్తున్నారు. ప్రభుత్వం అమలుచేసే పథకాల అమలు గ్రామ సభల ద్వారా పారదర్శకం గా జరిగినప్పుడే గ్రామాలు అభి వృద్ధి చెందుతాయి.ఇది జరగాలి అంటే సర్పంచులు తమ విధుల ను స్వేఛగా వినియోగించుకునే వాతావరణం ఉండాలి. అందుకే గ్రామ పంచాయితీ ఎన్నికలను రాజకీయపార్టీలకు అతీతంగా నిర్వహించడం జరుగుతుందని గుర్తెరుగాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం ఎన్నికల్లో గెలుపొంది ఉత్సాహంతోనున్న కొంత మంది సర్పంచులకురాజకీయరంగులు పులమడంతో ప్రతిపక్ష పార్టీల సర్పంచుల్లో అయోమయం చోటు చేసుకుంది. కొంతమంది ప్రతిపక్ష ముద్రపడ్డ సర్పంచులు అధికార పార్టీలో చేరుతుండగా కొంతమందిలోఅనిచ్ఛితి నెలకొం ది. ఇదిలావుంటే నూతనంగా గెలిచి పనిచేయాలని ఉత్సాహం ఉన్నసర్పంచులుపంచాయతీల్లో నిధులు లేక దిక్కుతోచని పరిస్థి తి. గత కొంత కాలంగా నిధులు రాకపోగా గ్రామాల్లో పలు రకాల సమస్యలు పేరుకు పోయాయి. కొంత మందిసర్పంచులు నూతన ఉత్సాహంతో జేబునుండి ఖర్చు చేస్తూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు తీర్చేందుకు తంటాలు పడుతున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనేతమ కు నిధులు సమకూర్చాలనికోరు తున్నారు.ఏది ఏమైనా పార్టీలకు అతీతంగా అన్నివర్గాల ప్రజల ఓట్లతో గెలిచిన సర్పంచులు గ్రామ ప్రథమ పౌరులుగా గ్రామాల అభివృద్ధి కోసం పనిచేస్తారని, ప్రభుత్వం సైతం వారి విధులకు ఆటంకం కల్గించకుండా ప్రోత్సహించి గ్రామాల అభిబృద్ధికి కృషి చేయాలని ఆశిద్దాం.

### కరీంనగర్ పోలీస్ కమిషనరేట్

## 2025 వార్షిక నేర సమీక్ష

- నేరాల నియంత్రణలో కరీంనగర్ పోలీసుల రికార్డు పురోగతి : మొత్తం నేరాల్లో 16.84 శాతం తగ్గుదల
- ప్రశాంతంగా ఎన్నికలు, పండుగల నిర్వహణ
- వివరాలను వెల్లడించిన పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం




చురకలు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 27 : కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 2025 సంవత్సరానికి గాను నేరాల నియంత్రణ లో అద్భుతమైన ఫలితాలు సాధించామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు. శనివారం కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వార్షిక నివేదికను విడుదల చేశారు.

**నేరాల గణాంకాలు – పురోగతి:**

గత ఏడాదితో (2024) పోలిస్తే ఈ ఏడాది మొత్తం

2లో

## పశుసంవర్ధక శాఖకు ప్రాధాన్యం

- నట్టల, నివారణతో మూగజీవాలకు ఆరోగ్య రక్షణ
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



చురకలు విలేకరి,ధర్మపురి, డిసెంబర్ 27 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధక రంగాభివృద్ధికి పెద్దపీట వేస్తూ ప్రాధాన్యత కల్పిస్తోందని,రాష్ట్రంలోని రెండు కోట్లకు పైగా ఉన్న గొర్రెలు, మేకలు తదితర మూగజీవాల ఆరోగ్య రక్షణకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని ఈనెల 22 నుండి 10 రోజులపాటు చేపట్టిందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం నక్కలపేట గ్రామంలో పశు వైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన గొర్రెలు,మేకల ఉచిత నట్టల నివారణ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి ముఖ్య అతిధిగా హాజరయ్యారు .ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనున్న 2 కోట్ల 10 లక్షలకు పైగా సున్న జీవాలకు ఉచిత నట్టల నివారణ మందులు వేయడానికి ప్రభుత్వం ప్రత్యేక డ్రైవ్ చేపట్టిందన్నారు.ఈ

2లో

## ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్, డిసెంబర్ 27 :** మూగజీవుల సంరక్షణకై ప్రభుత్వం ఉచిత నట్టల నివారణ మందులు పంపిణి చేస్తుందని గొర్రెలు,మేకల పెంపకదారులు ప్రతిఒక్కరు దీనిని సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యాధికారి డా.అశ్విని పేర్కొన్నారు.శనివారం మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమన్ని సర్పంచ్ చిట్యాల రాజారాంతో కలిసి ప్రారంభించారు. ఈ మేరకు గ్రామంలో గొర్రెలు మరియు మేకలకు నట్టల నివారణ మందులను అందిస్తునమని ఈ అవకాశాన్ని గొర్రెల కాపరులు మరియు మేకల పెంపకదారులు వినియోగించుకోవాలని రైతులకి డా.అశ్విని సూచించారు.ఈ కార్యక్రమంలో సహాయక సిబ్బంది చైర్మన్ రమేష్,వార్డు సభ్యులు మరియు రైతులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడైన దొమ్మాటి నరసయ్య





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 27 :** ఎల్లారెడ్డిపేట మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షునిగా 14 మంది సర్పంచుల మద్దతుతో అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నారాయణపురం సర్పంచ్ దొమ్మాటి నరసయ్య ఎల్లారెడ్డిపేట ప్రెస్ క్లబ్బులో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఎల్లారెడ్డిపేట మండలంలో మొత్తం 26 మంది సర్పంచులు ఎన్నికయ్యారు, పదిమంది కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచ్ లు, బిఆర్ఎస్ పార్టీకి చెందిన 12 మంది సర్పంచులు, బిజెపి పార్టీకి చెందిన నలుగురు సర్పంచులుగా గెలుపొందారు , కాగా ప్రెస్ క్లబ్ లో శనివారం కాంగ్రెస్ పార్టీకి చెందిన 10 మంది సర్పంచులు, బిజెపి పార్టీకి చెందిన నలుగురు సర్పంచులు సమావేశమై ఏకగ్రీవంగా నారాయణపురం సర్పంచ్ దొమ్మాటి నరసయ్యను ఎల్లారెడ్డిపేట మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు,

## పశుసంవర్ధక శాఖకు ప్రాధాన్యం

**మొదటి పేజీ తరువాయి...**కార్యక్రమానికి రూ.4 కోట్ల 43 లక్షల 70 వేలు ఖర్చు చేయనుం దన్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా నున్న 1 లక్షా 80 వేల గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు పంపిణీ లక్ష్యంగా ప్రభుత్వం రూ.3 లక్షల 798 వేలు ఖర్చు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నట్టల నివారణ మందులు త్రాగించడం ద్వారా వాటి ఆరోగ్యం గణనీయంగా మెరుగై శరీర బరువు పెరిగి మంచి మాంసం ఉత్పత్తి లభిస్తుందని వివరించారు. వ్యాధులు తగ్గి జీవాల మరణాలు నివారించబడుతాయని తెలిపారు. అదేవిధంగా ఫీడ్ సమర్థవంతంగా శరీరానికి చేరడంతో పశుపోషక రైతులకు ఆర్థిక లాభాలు పెరుగుతాయన్నారు. రైతుల ఆదాయం పెంపే లక్ష్యంగా ప్రభుత్వం ఉచితంగా ఇలాంటి కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు పశు సంవర్ధక రంగం కీలకమని భవిష్యత్తులో పశుపోషకుల సంక్షేమం కోసం మరిన్ని పథకాలు అమలు చేయనున్నట్టు మంత్రి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నల్ల మల్లవ్వ, ఉప సర్పంచ్ బాధినేని వెంకటేష్, ధర్మపురి ఏఎంస్ చైర్ పర్సన్ చిలుముల లావణ్య లక్ష్మణ్, వైస్ చైర్మన్ నర్సింహులు, నాయకులు ఎస్.దినేష్, వేముల రాజేష్, చీపిరిశెట్టి రాజేష్, చిలుముల లక్ష్మణ్, సౌళ్ల భీమయ్య, నాండేని మొగిలి, పశువైద్య, పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బి.నరేష్, రైతులు, గొర్రెలు, మేకల పెంపకం దారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ : 2025 వార్షిక నేర సమీక్ష

**మొదటి పేజీ తరువాయి...**నేరాల సంఖ్యలో 16.84 శాతం గణనీయమైన తగ్గుదల నమోదైందని సీపీ వెల్లడించారు.

**ముఖ్యంగా :** ఘోర నేరాలు 9.09 శాతం తగ్గాయి.మహిళలపై నేరాలు 5.18 శాతం తగ్గుముఖం పట్టాయి.ఆస్తి నేరాల రికవరీలో 24 శాతం వృద్ధి సాధించి,రూ. 2.04 కోట్ల విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

**సైబర్ భద్రత & సాంకేతికత :**

సైబర్ నేరాల పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నామని సీపీ పేర్కొన్నారు. ఈ ఏడాది 2,437 ఫిర్యాదులు అందగా, అందులో 280 కేసులు నమోదు చేసి, బాధితులకు రూ. 1.10 కోట్లను తిరిగి ఇప్పించినట్లు చెప్పారు. అలాగే, పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న 500కు పైగా మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసి బాధితులకు అందజేశామని వివరించారు.

**మహిళా భద్రత & సామాజిక బాధ్యత :**

మహిళలు, పిల్లల భద్రతే లక్ష్యంగా షీ టీమ్స్, భరోసా కేంద్రాలు చురుగ్గా పనిచేశాయని సీపీ తెలిపారు. మానవ అక్రమ రవాణా నియంత్రణలో భాగంగా 9 మంది బాధితులను సురక్షితంగా రక్షించినట్లు వెల్లడించారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం 29 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని, అక్రమ ఇసుక రవాణాపై 170 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

**శాంతిభద్రతల నిర్వహణ:**

2025లో జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ, గ్రామ పంచాయతీ ఎన్నికలను అత్యంత పారదర్శకంగా నిర్వహించామని సీపీ పేర్కొన్నారు. శ్రీరామనవమి నుండి క్రిస్మస్ వరకు అన్ని పండుగలను మతసామరస్యంతో, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా ప్రశాంతంగా పూర్తి చేయడంలో ప్రజల సహకారం మరువలేనిదని ఆయన కొనియాడారు.

**ట్రాఫిక్ & ప్రజా స్నేహిత పోలీసింగ్:**

ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనపై 3.83 లక్షల ఈ-చలాన్లు, లేజర్ గన్ ద్వారా 17,491 కేసులు నమోదు చేశామని, దీనివల్ల రోడ్డు ప్రమాదాల్లో స్వల్ప తగ్గుదల కనిపించిందని తెలిపారు. "ప్రజా స్నేహిత పోలీసింగ్, ఆధునిక సాంకేతికత వినియోగంతో కరీంనగర్‌ను మరింత సురక్షిత నగరంగా తీర్చిదిద్దుతాం" అని సీపీ గౌస్ ఆలం స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ,భీంరావు ఏసీపీలు వెంకటస్వామి, విజయకుమార్, రిజర్వు ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ లతో పాటు పలువురు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# నేనే రాజు నేనే మంత్రి...

**మొదటి పేజీ తరువాయి...**సాధింపు చేస్తూ వారిపై కేసులు పెట్టాలని దురాలోచన చేస్తూ గత నెల రోజులుగా విద్యార్థులను పాఠశాలకు రానివ్వకుండా వారిపై పైశాచిక ఆనందం పొందుతుంది. మండలం లోని మగ్గిడి ఎడపల్లి మోడల్ పాఠశాలకు చెందిన ప్రిన్సిపాల్ కడారి పద్మ విధుల పాఠశాల పాలన నిర్లక్ష్యం తో పలువురు విద్యార్థులు పాఠశాలకు సంబంధించిన సీసీ కెమెరాలు, టాయిలెట్ను కొన్ని రోజుల క్రితం తెలిసి తెలియని వయసు కారణంగా ధ్వంసం చేశారు. తల్లి తర్వాత స్థానాల్లో ఉన్న ఒక ఉపాధ్యాయురాలు విద్యార్థి మందలించి వారిని సక్రమార్గంలో పెట్టాల్సింది పోయి వారిని కక్ష సాధింపు చేస్తూ వారిని పాఠశాల రానివ్వకుండా హుకుం జారీ చేశారు. అదేవిధంగా కేసులు సైతం పెట్టాలంటూ పోలీసులను పలుమార్లు ఒత్తిడి తెచ్చారు. ఈ విషయంలో గ్రామాలు పెద్దలు విద్యార్థుల తల్లితండ్రులు పాఠశాల ప్రిన్సిపల్ కడారి పద్మ వద్దకు వెళ్లి విద్యార్థులను మన్నించాలని వారిపై కేసులు లేకుండా చూడాలని పరీక్షలు దగ్గర పడుతున్నాయని విద్యార్థులను పాఠశాలకు తీసుకోవాలని నష్టం జరిగిన దానిని భరిస్తామని బతిమిలాడిన ఫలితం లేకుండా పోయింది. ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులు శుక్రవారం తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ ను కలిసి సమస్యలు చెప్పుకున్నారు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రిన్సిపాల్ తో మాట్లాడేందుకు ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదని తెలిసింది..

**పాఠశాల విధుల్లో నిర్లక్ష్యం.....**

పాఠశాల సమయపాలన పాటిస్తూ సమయానికి వచ్చి విద్యార్థులను ఉపాధ్యాయులను కంట్రోల్ చేయాల్సిన ప్రిన్సిపాల్ పద్మ సమయానికి రాకుండా ఇష్టానుసారంగా పాఠశాలకు హాజరవుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిసింది. మేడం సమయానికి రాకపోవడంతో విద్యార్థులు కంట్రోల్ తప్పి వ్యవహరిస్తున్నారని ప్రిన్సిపాల్ లేకపోవడంతో విద్యార్థులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని తెలుస్తోంది. వారం లో రెండు సార్లు డుమ్మా కొడుతూ మరుసటిరోజు తన అధికారంతో సంతకాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రిన్సిపాల్ విధులపై గతంలోని సిసి ఫుటేజీ రికార్డు చూస్తే తెలుస్తోంది అని పలువురు. చెబుతున్నారు. సంవత్సరం ముగుస్తుండడంతో మిగిలిన సీఏ లు వినియోగించుకోవడం కోసం గత 15 రోజులుగా పాఠశాలకు సరిగా రావడం లేదని తెలిసింది. పాఠశాలకు వచ్చిన సమయపాలన లేకుండా ప్రేయర్ ముగిసిన తర్వాత రావడం సాయంత్రం సమయం ముగియక ముందే వెళ్తుంది అని తెలిసింది.. విద్యార్థులు అందరూ వారి స్థానాలు వెళ్లిన తర్వాత అన్ని చూసుకొని వెళ్లాల్సిన ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం ముందే వెళ్ళిపోతుంది. విద్యార్థులు ఒత్తిడి చేయడంతో విద్యార్థులు పాఠశాలకు రానివ్వకుండా చేయడంతో విద్యార్థులు ఏదైనా జరిగితే బాధ్యులు ఎవరని తల్లిదండ్రులు వాపోతున్నారు.

**రూతు మంత్రంగా స్టడీ అవర్స్.......**

విద్యార్థులకు పరీక్షలు దగ్గర పడుతున్న కొద్దీ విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేసేందుకు ప్రభుత్వం స్టడీ అవర్ నిర్వహించాల్సిందిగా అన్ని పాఠశాలలకు సర్కులర్ పంప గా మగ్గిడి ఆదర్శ పాఠశాలలో స్టడీ అవర్ నిర్వహణ మొక్కుబడిగా సాగుతోంది. ఉదయం సాయంత్రం విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయాల్సింది ఉండగా కేవలం ఉదయాన్నే స్టడీ వారి నిర్వహిస్తున్నారు. బస్సు సాకు చూపి సాయంత్రం స్టడీ అవర్ లు నిర్వహిం చడం లేదు. గతంలో బస్సు ఇతర ఏ సమస్యలు ఉన్నా గత పరిస్కారం చేసే వారని విద్యార్థులు చెబుతున్నారు. శనివారం ఉదయం ఆంధ్రప్రభ ప్రతినిధి పాఠశాలకు వెళ్లగా ఉదయం 8:30 వరకు కూడా పాఠశాల గేటు తెరవకపోవడంతో స్టడీ వరకు వచ్చిన ఐదుగురు పిల్లలు మంటకాగుతూ ఉండగా ఉపాధ్యాయులు ఎండలో చలికాచుకున్నారు. పాఠశాలకు ముందే వచ్చి స్థలం, క్లాసులు శుభ్రం చేయాల్సిన సిబ్బంది సైతం ప్రిన్సిపల్ మేడం నిర్లక్ష్యంతో సమయానికి రావడం లేదని తెలిసింది.

**ఎఫ్ఆర్ఎస్ వేయని ప్రిన్సిపాల్...**

ప్రభుత్వం ఉపాధ్యాయుల విధి నిర్వహణ సక్రమంగా ఉండేందుకు కోసం ఫేస్ రికగ్నైజేషన్ ఏర్పాటుచేసిన గత కొంతకాలంగా మొబైల్ పని చేయడం లేదని సాకుతో ఫేస్ రికగ్నైజేషన్ ప్రిన్సిపల్ పద్మ వేయడం లేదని తెలుస్తోంది ఫేస్ రికగ్నైజేషన్ తన మొబైల్ కాకుండా ఇతర మొబైల్ తో కూడా వేయవచ్చునని ఆ విధంగా ప్రిన్సిపాల్ మేడం వేయడం లేదని తెలిసింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మాడల్ స్కూళ్లు ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు చదువును చేరువ చేసే ప్రయత్నం చేస్తుంటే ఉపాధ్యాయులు మరియు అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ లక్ష్యం నీరు కారిపోతుంది ఇకనైనా ఉన్నతాధి కారులు ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యా ర్థులకు సరైన విద్య బోధన జరిగే విధం గా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.పాఠశాల ప్రిన్సిపాల్ ను వివరణ కోసం ఆంధ్రప్రభ ప్రతినిధి ప్రయతించగా అందుబాటులోకి రాలేదు.

## అంకితభావానికి అర్జున పురస్కారం: బాల్ బ్యాడ్మింటన్ దిగ్గజం పిచ్చయ్య

భారతీయ సంప్రదాయ క్రీడల చరిత్రలో బాల్ బ్యాడ్మింటన్‌కు ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఆ క్రీడకు జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చిన తొలి తరం క్రీడాకారుల్లో జమ్మలమడుగు పిచ్చయ్య పేరు స్వరా?క్షరాలతో లిఖించబడింది. ఆటగాడిగా మాత్రమే కాదు, నాయకుడిగా, మార్గదర్శిగా, క్రీడా విలువల ప్రతీకగా ఆయన జీవితం ఒక విశ్లేషణాత్మక అధ్యయనానికి తగినది.1918 డిసెంబరు 21న అప్పటి కృష్ణా? జిల్లాలోని కూచిపూడి గ్రామంలో నాగమ్మ%--%పున్నయ్య దంపతులకు జన్మించిన పిచ్చయ్య, సాధారణ రైతు కుటుంబ నేపథ్యంనుంచి వచ్చారు. ఏడుగురు సంతానంలో మూడవ సంతానం అయిన ఆయన బాల్యమే కష్టసాధ్యమైనది. చదువులో పదో తరగతి దాటకపోయినా, ఆ లోటును తన జీవితంలో అంకితభావం, క్రమశిక్షణ, శ్రమతో భర్తీ చేశారు. చదువు మానిన తర్వాత క్రీడలనే జీవనాధారంగా ఎంచుకోవడం అప్పటి సమాజంలో సాహసోపేతమైన నిర?యమే. అయితే ఆ నిర?యమే ఆయనను భారత క్రీడా చరిత్రలో నిలబెట్టింది.బందరు పట్టణంలో నివసించిన సమయంలో మినర్వ క్లబ్, మోహన్ క్లబ్‌లలో బాల్ బ్యాడ్మింటన్‌ను నేర్చుకున్నారు. అప్పట్లో ఈ క్రీడకు ప్రస్తుతకాలంలా ప్రోత్సాహం, మౌలిక వసతులు, ఆర్థిక సహకారం లేవు. స్వంత ఖర్చులతో, పరిమిత వనరులతోనే సాధన చేయాల్సిన పరిస్థితి. అయినా ఆటలోని సాంకేతికత, వేగం, సమన్వయాన్ని పిచ్చయ్య అదుతేంగా అవగాహన చేసుకున్నారు. శారీరక ద ృఢత్వంతో పాటు మానసిక ధైర్యం, జట్టు స్ఫూర్తి ఆయన ఆటకు బలంగా మారాయి. 1935%--%36లో నర్సారావుపేటలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో విజేతగా నిలవడం ఆయన జీవితంలో కీలక మలుపు. ఆ విజయమే ఆయనకు రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపును తెచ్చింది.

# సదర్ మాట్ బ్యారేజీ నుండి గంగనాలకు నీటిని విడుదల చెయ్యాలి

**-ఆర్డివో శ్రీనివాస్‌ను కలిసి వినతిపత్రం సమర్పించిన గంగనాల ఆయకట్టు ఇబ్రహింపట్నం,మల్లపుర్ రైతులు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం డిసెంబర్ (27) :** సదర్ మాట్ బ్యారేజీ నుండి గంగనాల కు నిటిని విడుదల చేయ్యాలని శనివారం గంగనాల ఆయకట్టు రైతులు మెట్ పల్లి ఆర్డిఓ శ్రీనివాస్, ఇరిగేషన్ ఈఈలను కలిసి వినతిపత్రం సమర్పించారు.జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం వేములకుర్తి గ్రామ శివారులో గోదావరి నది పైన ఉన్న గంగనాల అయాకట్టు కు సాగునీరు లేక ఇక్కట్లు పడుతున్నమని కోరుతు.మెట్‌పల్లి పటణంలో గ్రామ అభివృద్ధి కమిటీ ల అధ్వార్యంలో ఇబ్రహింపట్నం మండలం వేములకుర్తి,యామపుర్,ఫకిర్ కోండపుర్,మల్లపుర్ మండలంలోని నడికుట,మెగిలిపెట్,ఓబులాపుర్, సంఘెం శ్రీరాంపుర్,దామరాస్ పల్లి గ్రామల వరకు సుమారు 5వేల ఎకరాల కు సాగునీరు అందుతుంది.ఖరీఫ్ సీజన్లో ఎగువన భారీ వర్షాలతో గోదావరి నదికి నీటి ప్రవాహం పెరిగి గంగనాలా అయకట్టుకు వర్షాకాలం పంట సక్రమంగా వచ్చిందని, రబీ సీజన్ లో ఎగువన ఉన్న సదర్ మార్ట్ బ్యారేజీ నీటి ఆపివేయడంతో దిగువకు నీరు రాకపోవటంతో రెండు మండలా ల్లోని వేల ఎకరాల భుములు పంటలు వేయక పడేతులుగా ఉన్నాయని, వంట వేసేందుకు రైతంగం దుక్కుదని నారు పోసే పరిస్థితిలో ఇలా నీరు వదలక పోవడంతో తీవ్ర ఇక్కట్లు పడుతున్నా మని ఆర్డీవో,ఈఈలకు ఆయా గ్రామాల గ్రామ అభివృద్ధి కమిటీ రైతు కమిటీల పక్షాన వినతి పత్రాన్ని సమర్పించారు వెంటనే నీటిని విడుదల చేసి రైతన్న ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఆయా గ్రామాల రైతులు, అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

**-ప్రజలకు నాయకులు అందుబాటులో ఉండి ప్రజాసేవలందిచాలి**
**-కాంగ్రెస్ కోరుట్ల నియోజికవర్గం ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం డిసెంబర్ (27) :** జగిత్యాల ప్రజలకు నాయకులు అందుబాటులో ఉండి ప్రజాసేవలందిచాలని కాంగ్రెస్ కోరుట్ల నియోజికవర్గం ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు.ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా గ్రామంలో శని వారం కాంగ్రెస్ పార్టీలో 100 మందికి పైగా పార్టీలో చేరిక, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 5 గురు సభ్యులకు రెండు లక్షల ఎనిమిది వేల రూపాయలు లబ్ధిదారులకు కోరుట్ల నియోజికవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అందించారు. డబ్బా గ్రామంలో పుప్పాల గజేందర్ వనిత ల ఆధ్వర్యంలో 8 వ వార్డ్ మెంబర్ జరుపుల కవిత,యువత, మహిళలు గ్రామంలోని 100 మందికి పైగా కాంగ్రెస్ పార్టీలో స్వచ్ఛందంగా చేరగా వారికి కండువాలు కప్పి పార్టీ ఇంచార్జి నర్సింగారావు కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.ఈసందర్భంగా నర్సింగరావు గారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని, నిధులు మంజూరికీ ప్రభుత్వం నుండి కృషి చేస్తామన్నారు. ప్రజలకు నాయకులు అందుబాటులో ఉండి ప్రజాసేవలో ముందుండాలని సుచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్, మార్కెట్ కమిటీ చైర్మన్ భోరిగాం రాజు, వైస్ చైర్మన్ ఎలాల వెంకటరెడ్డి ,డబ్బా ఉప సర్పంచ్ రాపెల్లి మహేష్, బుస రాజేశ్వర్, మాజీ సర్పంచ్ లింగంపల్లి గంగాధర్, దూదిగామ గంగాధర్, మాజీ ఎంపిపి నేరెళ్ల దేవేందర్, నూతన సర్పంచులు ,వార్డ్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, డబ్బా గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


## సబ్సిడీ పైన రైతులకు
# యంత్రాలు అందించాలి



**-పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి కలిసి వినతి**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం డిసెంబర్ (27) :** సబ్సిడీ పైన రైతులకు యంత్రలు అందించాలని జాతియ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి ని శనివారం ఇబ్రహింపట్నం సర్పంచ్ బద్దం గోఫి,రైతు నాయకులు ఎలేటి చిన్నరెడ్డి, తిగల శ్రీధర్ రెడ్డి,పిసు రాజేందర్, జేడి సుమన్ లు నిజామాబాద్ లో గంగారెడ్డి నీ కలిసి పలు రైతు సమస్యలపై జాతీయ పసుపు బోర్డు చైర్మన్ మా గ్రామంలో వ్యవసాయ ఆధారిత పంట ప్రధానంగా పసుపు పంటను సాగు చేస్తున్నామని పంటను యాంత్రీకరణ చేయుటకు పాలిష్ మిషన్లు,పసుపు ఉడకబెట్టి యంత్రాలు,టార్పాలిన్లు, సబ్సిడీపై అందించగలరని ప్రాంత రైతులను ఆదుకోవాలని సర్పంచ్ గోపి కోరారు.అనతరం శాలువలతో ఇరువురిని సన్మానించారు.

## శ్రీ ఆదివారా స్వామి క్షేత్రంలో
# ముక్కోటి ఏకాదశికి ఏర్పాట్లు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 27 :** ఈనెల 30న శ్రీ ఆదివార స్వామి క్షేత్రంలో జరిగే ముక్కోటి ఏకాదశికి ఏర్పాట్లు పూర్తయి నట్లు ఆలయ ఈవో కాంత రెడ్డి ప్రధాన ఆచార్యులు వరప్రసాద్ తెలిపారు. కమాన్‌పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆదివరాహస్వామి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించ నున్నారు.ఈ సందర్భంగా డిసెంబర్ 30 (మంగళ వారం) ఉదయం7 గంటల 30 నిమిషాలకు స్వామివారి ఉత్తర ద్వార దర్శనానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. పాలకడలిలో అవతరించిన శ్రీమన్నా రాయణ స్వరూపమైన ఆదివరాహ స్వామిని ఉత్తర ద్వార దర్శనం చేయడం వల్ల గ్రహదోషాలు, గృహదోషాలు తొలగి శుభఫలితాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. ఈ పవిత్ర దర్శనంతో ఆధ్యాత్మిక ఆనందం, మనశ్శాంతి లభిస్తాయని ఆలయ వర్గాలు పేర్కొన్నాయి.ఈ ప్రత్యేక దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆలయ కార్యనిర్వాహణాధికారి, అర్చకులు, సిబ్బంది కోరుతూ, భక్తుల సౌకర్యార్థం అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

# బస్టాండ్‌లో మౌలిక సౌకర్యాలు కల్పించాలని మెట్‌పల్లి డియంకు వినతి



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం డిసెంబర్ (27) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రం లోని టీజీయస్ ఆర్టీసీ బస్టాండులో మరుగుదొడ్ల నిర్వాహణ,మౌలిక వసతులు చేపట్టాలని కోరుతు నాయకులు శనివారం డిపో మేనేజర్ టి దేవరాజ్ కు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా నాయకులు కంతి రమేష్, చింతకుంట శంకర్ లు మాట్లాడుతూ, దాదాపు 30 సంవత్సరాల క్రితం ఇబ్రహీంపట్నం లో బస్టాండ్ నిర్మించినప్పటికి ఇప్పటికీ బస్టాండ్ లో కనీస మౌలిక సౌకర్యాలు లేవని,ప్రయాణికులు కూర్చోడానికి ఎలాంటి కుర్చీలు కూడా లేవని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి త్రాగు నీరు, మూత్రశాలలు లాంటి కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు సలీం,నల్లూరు సాగర్,కనక జగన్, ఒద్దే సోమేశ్,బద్దీ రాములు,గుమ్మడి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# నూతన లింక్ ఏర్పాటు దృశ్య విద్యుత్ సరఫరా నిలిపివేత



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం డిసెంబర్ (27) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలోని 33/11 కె సబిస్టేషన్ కు వచ్చె 33కెవి గోదుర్ ఫీడర్ 33 కెవి ఇబ్రహింపట్నం ఇంటర్ లింకింగ్ కొరకు పనులు జరుగుతున్నందున అదివారం ఉదయం 11:00 గంటల నుండి సాయంత్రం 05:00 గంటల వరకు విధ్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఇబ్రహింపట్నం ఇంచార్జి ఎఇ రాజేష్ నాయక్ శనివారం పేర్కొన్నారు. ఈసందర్భంగా గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని వేములకుర్తి, బర్దిపూర్,మూలరాంపూర్ గ్రామాల పరిధిలో గల విద్యుత్ వినియోగదారులు, రైతులు, పౌల్ట్రీ ఫాం,ఇండస్ట్రీ నిర్వహకులు సహకరించలని రాజేష్ నాయక్ సుచించారు.

# మహిళలు రాజకీయాల్లో రాణించాలి

**-మెట్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కున గోవర్ధన్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం డిసెంబర్ (27) :** మహిళలు రాజకీయ లలో రాణించాలని జగిత్యాల జిల్లా మెట్ పల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్ కున గోవర్ధన్ అన్నారు. శనివారం ఇబ్రహింపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామంలో నుతనంగా గెలుపోందిన కాంగ్రెస్ పార్టి నాయకులు సర్పంచ్ ,వార్డుల సభ్యులను కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువలతో సన్మానించారు. ఈసందర్భంగా గోవర్ధన్ మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో రాణించి పార్టిలకు అతితంగా గ్రామల ను అభివృద్ధి చేసుకోవాలని సుచించారు. అనతరం చైర్మన్ గోవర్ధన్ ను సన్మానించారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు పుప్పాల సరళ,నాయకులు అరె రమేష్, పుప్పాల నాగేష్, అయ్యప్ప గురుస్వాములు ఎలిగేటీ రమేష్,సౌడల సంజివ్,అనంతుల రమేష్,పుప్పాల రాజేష్,జిందం శ్రీనివాస్,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదం పొంచి ఉన్నా స్పందించని విద్యుత్ అధికారులు

**-ప్రాణాలు చేతిలో పెట్టుకొని పనులు సాగిస్తున్న రైతులు**

**చురకలు విలేకరి, ఎండపల్లి, డిసెంబర్ 27 :** ఎండపల్లి మండలం లోని అంబారిపేట గ్రామానికి చెందిన రైతు కొడారి రాజు పొలంలో విద్యుత్ స్తంభం అత్యంత ప్రమాదకరంగా మారింది.స్తంభం వంగి ఒడ్డుపై ఉండడంతో చుట్టూ పక్క రైతులు తమ పొలం పనులకు ఆ ఒడ్డుపై వెళ్లాలంటే బెంబేలెత్తి పోతున్నారు.అంతేగాక స్తంభం వంగి ఉండడంతో విద్యుత్



సమస్య కూడా తలెత్తి,తరచుగా విద్యుత్ సరఫరాలో అవాంతరాలు ఏర్పడి తమ బావులకు అమర్చిన మోటార్లు పదే పదే కాలిపోతున్నాయని రైతులు పేర్కొం టున్నారు.ఈ స్తంభాన్ని సరిచేయాలని, సమస్యపై విద్యుత్ సిబ్బందికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా స్పందించడం లేదని రైతు కొడారి రాజు ఆరోపించారు.తన ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని పొలంలో వ్యవసాయ పనులు చేసుకుంటున్నానని కొడారి రాజు ఆవేదన వ్యక్తం చేశాడు.ఇప్పటికైనా విద్యుత్ శాఖపై అధికారులు స్పందించి తన పొలంలో ప్రమాదకరంగా ఉన్న స్తంభాన్ని సరిచేసి,తనకు చుట్టుపక్కల రైతులకు ఇబ్బందులు కల్గకుండా చూడాలని కోరారు.గ్రామంలోని చాలా వ్యవసాయ పొలాల్లో స్తంభాలు ఇలానే ఉన్నాయని, విద్యుత్ సిబ్బందికి రైతుల వద్ద డబ్బులు గుంజు తూ కొత్త ట్రాన్స్ ఫార్మర్లు అమర్చి,కొత్త విద్యుత్ స్తంభాల లైన్,వైర్లు బిగించడంలో చూపే ఉత్సాహం వాటి మర మ్మత్తుల విషయంలో మాత్రం తమకేమీ సంబంధమంటూ బుకాయించడం సరికాదని అంబారిపేట రైతులు ఆరోపిస్తున్నారు.

# అవకతవకలపై చర్యలు తీసుకోవాలి

**చురకలు విలేకరి, ధర్మపురి, డిసెంబర్ 27 :** ధర్మపురి మండలం లోని జైన సహకార సంఘం పరిధిలో ధాన్యం కొనుగోళ్లలో జరిగిన అవకతవకల పై చర్యలు తీసుకొ వాలని బిజెపి జిల్లా నాయకులు నల్లవెల్లి సుజన్ రెడ్డి, పిల్లి శ్రీనివాస్ లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ధర్మపురి మండలం జైన సొసైటీ పరిధిలో వరి ధాన్యం కొనుగోలు సేకరణ అక్రమాలు అవినీతికి పాల్పడిన సొసైటీ సిబ్బంది రైస్ మిల్లుల పై విచారణ చేసి క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేసారు.దమ్మన్నపేట కొనుగోలు కేంద్రంలో తనిఖీలో



భాగంగా అడిషనల్ కలెక్టర్ తనిఖీలో ట్రాక్ షీట్ అవకతవకల గుర్తించి సీఈఓ నీ విధుల నుండి తప్పించారు. మళ్ళీ విధుల్లోకి తీసుకోవడం లో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. పూర్తిస్థాయి విచారణ చేసి ఈ అవినీతికి పాల్పడిన అక్రమాలకు పాల్పడిన సొసైటీ సిబ్బందిని మరియు రైస్ మిల్లు యజమాన్యం పై క్రిమినల్ కేసు పెట్టాలని బిజెపి పార్టీ తరపున డిమాండ్ చేసారు. రైస్ మిల్లుని సివిల్ సపై అధికారులు బ్లాక్ లిస్టో పెట్టాలని ప్రభుత్వాన్ని చీట్ చేసిన ఈ అవినీతి అనకొండలను విడిచి పెట్టే ప్రసక్తి లేదన్నారు. అవినీతిపై కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని, పార్లమెంటు సభ్యు ధర్మపురి అరవింద్ ని కలిసి వారి సూచన మేరకు కేంద్ర పౌరసరఫర శాఖ మంత్రిని కూడా కలిసి అవినీతికి పాల్పడిన ప్రతి ఒక్కరి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్, మండల అధ్యక్షులు కుమ్మరి తిరుపతి జిల్లా కార్యదర్శి బెజ్జారపు లవన్, సీనియర్ నాయకులు గాజుల రామ్ దాస్, నార్ల విజయ్ నుండ ప్రధాన కార్యదర్శి జిల్లా మహేందర్ , కోడుగంటి కిరణ్, ఓదేటి అంజన్న, ఉపాధ్యక్షులు సుంకూ మధు సుదన్, కార్యదర్శి ఠాగూర్ రాకేష్, సోషల్ మీడియా ఇన్చార్జి కాశెట్టి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# 252 జీఓ సవరించాలని కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టుల ధర్నా

**-252 జీఓ అమలుతో 10 మంది వేల మందికి ముప్పు**

**-టీయుడబ్ల్యూజే హెచ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగుల రాంగోపాల్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 27 :** నూతన అక్రిడిటేషన్ల జారీకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 252 జీవో కొన్ని నిబంధ నలతోరాష్ట్ర వ్యాప్తంగా 10 వేల మంది జర్నలిస్టులు అక్రిడిటేషన్లను కోల్పోయే ప్రమాదం ఏర్పడనుందని టీయుడబ్ల్యూ జే హెచ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగుల రాంగోపాల్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 252 జీవోలో తక్షణమే సవరణ చేయాలని కోరుతూ శనివారం జగి త్యాల జిల్లా కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టు లు ధర్నా చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలు, పత్రికా స్వేచ్ఛను గౌరవిస్తూ ప్రభుత్వం నూతన అక్రిడేషన్ల కోసం జీవో జారీ చేయడం అభినందనీయమైన అంశమే అయినప్పటికీ,ఇందులోని కొన్ని నిబంధనలు జర్నలిస్టుల జీవనోపాధికి తీవ్ర ముప్పుగా మారాయని వారు పేర్కొన్నారు.గతంలో అమలులో ఉన్న జీవో నం.239 ప్రకారం పెద్ద పత్రికల కు 20 మంది కరస్పాండెంట్లు, 20 మంది డెస్క్ జర్నలిస్టులు,4 మంది కెమెరామెన్లకు అక్రిడిటేషన్లు మంజూరు చేయగా,నూతన జీవో నం.252లో ఈ సంఖ్యను వరుసగా 12,12,3కి తగ్గిం చడం వల్ల అనేక మంది జర్నలిస్టులు అక్రిడిటేషన్ కోల్పోయే పరిస్థితి నెలకొందని తెలిపారు.ఇదే విధంగా జిల్లా స్థాయిలోనూ కోతలు విధించారని విమర్శించారు.అనంతరం జిల్లా అధ్యక్షు డు శికారి రామకృష్ణ మాట్లాడుతూ మీడియం పత్రికలు,శాటిలైట్ ఛానల్లకు కూడా గణనీయమైన తగ్గింపు విధిం చడమే కాకుండా,గతంలో కేబుల్ ఛానల్లకు రాష్ట్ర స్థాయిలో ఐ అండ్ పి ఆర్ ద్వారా ఇచ్చే 12అక్రిడిటేషన్లను పూర్తిగా రద్దు చేయడం ఆందోళనకర మన్నారు.జిల్లా ఎలాక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు దొమ్మాటి అంజుగౌడ్ మాట్లాడుతూ గతంలో ప్రసారాలు జరుగుతున్న కేబుల్ చానల్కు ప్రతి జిల్లాకు నాలుగు అక్రిడి టేషన్లు మంజూరు చేయగా,ఇప్పుడు ఒక్క జిల్లాకు కేవలం రెండు మాత్రమే ఇవ్వడం వల్ల జర్నలిస్టులపై తీవ్ర ప్రభావం పడనుందని తెలిపారు. నేషనల్ కౌన్సిల్ మెంబర్ సిరిసిల్ల శ్రీనివాస్,కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇంతకుముందు నియోజక వర్గ స్థాయి రిపోర్టర్లకు అక్రిడిటేషన్లు ఇచ్చేవారని, నూతన జీవోలో ఆ విధానాన్ని పూర్తిగా తొలగించడం అన్యాయమని విమర్శిం చారు.ఒక లక్ష జనాభా ఉన్న మండలా నికి ఒక్క అక్రిడిటేషన్,అంతకంటే ఎక్కువ జనాభా ఉంటే రెండో అక్రిడి టేషన్ ఇచ్చే విధానాన్ని కూడా రద్దు చేయడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు.ముఖ్యంగా డెస్క్ జర్న లిస్టులను వేరు చేస్తూ మీడియా కార్డు పేరిట విభజన తీసుకురావడం జర్నలిస్టు సమా జంలో తీవ్ర చర్చకు,అసంతృప్తికి దారి తీస్తోందని పేర్కొన్నారు.ఇది ప్రభుత్వ ప్రతిష‘కు కూడా భంగం కలిగించే అవ కాశ ముందని అభిప్రాయ పడ్డారు.15 వేల కంటే తక్కువ సర్క్యులేషన్ ఉన్న చిన్న పత్రికలకు కూడా ఈ జీవో ద్వారా అన్యాయం జరుగుతోందని,గతంలో నియోజక వర్గ స్థాయిలో ఇచ్చే అక్రిడి టేషన్లు పూర్తిగా తొలగించడం వల్ల అనేక మంది జర్నలిస్టులు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు. డెస్క్,ఫీల్డ్ జర్నలిస్టులు అన్న తేడా లేకుండా అందరినీ అక్రిడిటెడ్ జర్న లిస్టులుగా గుర్తిస్తూ,జర్నలిస్టుల హక్కులు , గౌరవం, ఉపాధిని పరిరక్షించేలా జీవో నం.252లో తగిన సవరణలు చేసి న్యా యం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్య దర్శి ఏ.గంగాధర్,కోరుకంటి విజయ్, కోశాధికారులు కటుకం రాజేశ్, గోపి గౌడ్ ఎండీ సాజిద్,మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లక్కం మల్లేశం,శివ కుమార్, పుల్లా శ్రీనివాస్,నవీన్,హరీష్, రత్నాకర్, కటుకం గణేష్, ప్రభాకర్, సంతోష్, ముకేశ్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## వ్యక్తి ఆత్మహత్య

**చురకలు విలేకరి,బీర్పూర్,డిసెంబర్ 27 :** సారంగాపూర్ మండలంలోని లక్ష్మిదేవిపల్లి గ్రామానికి చెందిన రాచకొండ భూమురాజం(60) అనే వ్యక్తి శనివారం ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం భూమరాజం గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడని, శనివారం ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు.మృతునికి భార్య, ఇద్దరు కుమారులు,ఒ కుమార్తె ఉన్నారు.మృతుని భార్య జమున ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సారంగాపూర్ ఎస్ఐ గీత తెలిపారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



**చురకలు విలేకరి,బీర్పూర్,డిసెంబర్ 27 :** విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని బీర్పూర్ గ్రామ సర్పంచ్ ఏనుమట్ల హరీష్ అన్నారు. శనివారం బీర్ పూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందరరేగా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలసి భోజనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని, ఉపాధ్యాయులు నిత్యం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ జితేందర్, వార్డు సభ్యులు మంద సుభాష్, పూడురు సతీష్ తదితరులు పాల్గొన్నారు

## లిఫ్ట్ ఇరిగేషన్ కమిటి అధ్యక్షునిగా శ్రీనివాస్ రావు



**చురకలు విలేకరి,బీర్పూర్, డిసెంబర్ 27 :** బీర్‌పూర్ మండలంలోని రేకులపల్లి గ్రామ లిఫ్ట్ ఇరిగేషన్ కమిటి అధ్యక్షుని గా జక్కినపల్లి శ్రీనివాస్ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం నూతన కమిటిని ఎన్నుకోగా, అధ్యక్షులుగా జక్కినపల్లి శ్రీనివాస్ రావు, కోశాధికారిగా జాడి జాగేష్,సభ్యులుగా కొల్లూరి లింగయ్య,మోహన్, అంజయ్య,శ్రీను,నర్సయ్య,లచ్చయ్యలను గ్రామస్తులు ఎన్నుకున్నారు.అనంతరం శ్రీనివాస్ రావు మాట్లాడుతూ రైతులకు ప్రతి పంటకు సాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని, రైతులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా,అన్ని వేళలా అందుబాటులోఉంటూ సేవలందిస్తామన్నారు.

## పారిశుద్ధ్య పనుల పరిశీలన



**చురకలు విలేకరి, బీర్పూర్, డిసెంబర్ 27 :** బీర్పూర్ మండల కేంద్రంలోని పలువార్డుల్లో శనివారం జరిగిన పారిశుద్ధ్య పనులను ఎంపివో మధుసూదన్, సర్పంచ్ ఎనుమట్ల హరీష్‌లు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుద్ధ్య పనులను సక్రమంగా చేపట్టాలని, సిబ్బంది తమ విధుల్లో నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు.క్రమం తప్పకుండా పిచ్చిమొక్కలను తొలగించాలని, మురికికాలువలను శుభ్రంగా చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి నరేష్,ఉప సర్పంచ్ జితేందర్, వార్డు సభ్యులు మంద సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# చిలికి చిలికి గాలి వానగా మారిన ఎల్లారెడ్డిపేట సర్పంచుల ఫోరం

**-13 మంది బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్‌ల మద్దతుతో సర్పంచుల ఫోరం**
**-అధ్యక్షుడిగా అందె సుభాష్ సర్పంచుల ఫోరానికి సంఖ్యాబలం లేదు**
**-సరైన సంఖ్యా బలంతో సర్పంచుల పోరాన్ని అతి త్వరలో ప్రకటిస్తాం**
**-బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నారాయణ పూర్ సర్పంచ్ దొమ్మాటి నరసయ్య**





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 27 :** ఎల్లారెడ్డిపేట మండలంలో సర్పంచ్‌ల ఫోరం ఎన్నిక చిలికి చిలికి గాలి వానగా మారింది.13 మంది బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్‌ల మద్దతుతో సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా అందె సుభాష్ శనివారం ప్రకటించుకోవడంతో సర్పంచుల ఫోరానికి సంఖ్యాబలం లేదని ఆప్రజా స్వామికంగా సర్పంచుల పోరాన్ని బిఆర్ఎస్ ప్రకటించుకోవడం అవివేకమని దోమ్మాటి నరసయ్య అన్నారు.సరైన సంఖ్యా బలంతో సర్పంచుల పోరాన్ని అతి త్వరలో ప్రకటిస్తామని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నారాయణపూర్ సర్పంచ్ దోమ్మాటి నరసయ్య శనివారం ప్రకటించారు.ఎల్లారెడ్డిపేట మండలంలో 26 గ్రామఫంచాయితీలకు 26 మంది నూతన సర్పంచ్‌లు ఎన్నికయ్యారు, మండలంలోని 13 గ్రామపంచాయతీలను బిఆర్ఎస్ పార్టీ కైవసం చేస్కుందని బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వరుస కృష్ణహరి ప్రకటించగా 10 గ్రామ పంచాయతీలను కాంగ్రెస్ పార్టీ గెలుచుకోగా బిజెపి పార్టీ మూడు సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకోగా మండలంలోని 26 మంది సర్పంచులతో సర్పంచ్‌ల పోరాన్ని కాంగ్రెస్ పార్టీ ఎలా ఏర్పాటు చేస్తుందో లేక పదిమంది కాంగ్రెస్ పార్టీ సర్పంచులతో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నారాయణపురం సర్పంచ్ దొమ్మాటి నరసయ్య అధ్యక్షతనా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌ల పోరం ఏర్పాటు చేస్తుందో చూద్దాం మరి బిజెపి ముగ్గురు సర్పంచులతో బిజెపి సర్పంచుల పోరం ఏర్పాటు చేస్తుందని మండలంలో ఆసక్తికరమైన రాజకీయ చర్చ జరుగుతుంది.

# బాల్య వివాహ రహిత సమాజం కోసం అవగాహన కార్యక్రమం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ డిసెంబర్ 27 :** మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని జిఎం కాలనీలోని అలీఫ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బ్యూటీషియన్ శిక్షణా కేంద్రంలోని మహిళా సభ్యులకు బాల్య వివాహ నిరోధక చట్టం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళ సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ సుచరిత మాట్లాడుతూ బాల్య వివాహం చేయడం వాటిని ప్రోత్సహించడం చట్టం ప్రకారం నేరమని స్పష్టం చేశారు. సమాజంలో బాల్యవివాహాల నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు .బేటి బచావో బేటి పడావో యొక్క ప్రాముఖ్యతను ఆడపిల్ల చదువు ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది. అమ్మాయికి 18 సంవత్సరాలు,అబ్బాయికి 21 సంవత్సరాలు నిండక ముందు పెళ్లి చేసుకున్నట్లయితే వాటి వల్ల కలిగే మానసిక, శారీరక, ఆర్థిక సామాజిక మరియు ఆరోగ్యపరంగా కలిగే నష్టాలను దుష్ప్రభావాలను మహిళలకు వివరంగా తెలియజేశారు. బాల్య వివాహాలకు అరికట్టడానికి ఉపయోగపడే హెల్ప్ లైన్ నెంబర్ 1098 మరియు మహిళల కోసం పనిచేసే 181 సఖి సెంటర్ సేవలు, లింగ వివక్షత మరియు యువత మత్తుకి అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని మత్తు ప్రభావ అంశంపై మరియు దానికి సంబంధించిన టోల్ ఫ్రీ నెంబర్ 14446 పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎంఈ కౌన్సిలర్ విజయ, ట్రైనర్ కళ్యాణి, మహిళలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## బాల్య వివాహాల నిషేధ చట్టం - 2006 పై

# అవగాహన కార్యక్రమం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 27 :** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం లోని కొత్తపల్లి అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ లెర్నింగ్ మేళా వేడుకలో భాగంగా ఈసీసీఈ డేలి ను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్ర మంలో భాగంగా పిల్లలకు గ్రోత్ మాని టరింగ్ మరియు తల్లులకు అంగన్వాడీ కేంద్ర సేవల గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్ర కోఆర్డినేటర్ దయా అరుణ మహిళా శిశు సంక్షేమ శాఖ యొక్క సేవలు, మహిళా హక్కులు, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులు, బాల్య వివాహ నిషేధ చట్టం 2006 గురించి వివరిస్తూ ఆడపిల్ల వయస్సు 18 సంవత్సరాలు నిండక ముందే పెళ్ళి చేసుకున్నట్లయితే వాటి వల్ల కలిగే మానసిక శారీరక ఆర్థిక అనర్థాలు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీ .బానోత్ రాజ్యా నాయక్, అంగన్వాడీ సూపర్వైజర్ శ్రీమతి కె. బ్లాండినా, అంగన్వాడీ టీచర్లు కె. మంగ రాణి, బి .రేణుక, గర్భిణీ స్త్రీలు మరియు బాలింతలు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిపేట జిల్లా పరిషత్ ఉన్నత

# పాఠశాలను సందర్శించిన ఎంఈఓ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 27 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను మండల విద్యాధికారి కృష్ణ హరి శనివారం సందర్శించారు.తేదీ 27 -12- 2025 శనివారం నాడు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా ఎల్లారెడ్డిపేట హైస్కూల్ అనే శీర్షికతో చురకలు తెలుగు దినపత్రికలో వచ్చిన వార్తా కథనాన్ని స్పందించి ఎంఈఓ పాఠశాల ఆవరణ కలియతిరిగి పరిశీలించారు.అదే గ్రామానికి చెందిన కొందరు ఆకతాయిలు స్కూల్ సెలవు దినాలలో పాఠశాల కాంపౌండ్ లోపలికి చొరబడి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు తమ పరిశీలనలో తేలిందని ఈ విషయాన్ని స్థానిక ఎస్సైకి ఫిర్యాదు చేస్తామని అప్పుడప్పుడు పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించి అకతాయిల పని పట్టాలని కోరనునట్లు విద్యాధికారి కృష్ణ హరి తెలిపారు. అకతాయిలు పాఠశాల కాంపౌండ్ లోకి రాకుండా గ్రామస్తులు కూడా సహకరించాలని ఆయన కోరారు.

# కలిసికట్టుగా గ్రామాన్ని అభివృద్ధి చేద్దాం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 27 :** కలిసికట్టుగా ఉండి గుండారం గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసుకుందాం అని గుండారం సర్పంచ్ జంగిలి పోచాలు అన్నారు.కమాన్‌పూర్ మండలం గుండారం గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం వార్డు సభ్యులతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు.ఇందులో గ్రామపంచాయతీ భవనాన్ని మరమ్మతులు చేయుటకు తీర్మానించారు.అలాగే పిడుగు వెంకటేష్ ఇంటి నుండి నంది లక్ష్మయ్య ఇంటి వరకు సైడ్ డ్రైనేజీ ఏర్పాటు చేయుటకు తీర్మానించారు. గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరిద్దామని సర్పంచ్ పోచారంపేర్కొన్నారు. గ్రామంలో ఏదైనా సమస్య వచ్చినదో ప్రజలు నేరుగా తెలపాలని అటువంటి సమస్యలు పరిష్కరిస్తామని సర్పంచ్ తెలియజేశారు.ఈ సమావేశంలో గ్రామ కార్యదర్శి బచ్చల ప్రసాద్,ఉపసర్పంచ్ అంబిరి రాజేందర్,వార్డు సభ్యులు బొడ్డు రవి గాదెలత, రాచకొండ రజిత,పిడుగు కవిత,వడ్లకొండ వసంత,కరెంటు పద్మ, పిడుగు సదయ్య,దామెర దేవయ్య,గరిగంటి కృష్ణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అక్కపల్లి సర్పంచ్ మాదాసు స్రవంతి బాబును సన్మానించిన ఏజిపి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 27 :** ఎల్లారెడ్డిపేట మండలం అక్కపల్లి జనరల్ మహిళా స్థానం నుంచి సర్పంచిగా గెలుపొందిన మాదాస్ స్రవంతి బాబును ఏజీపీ పసుల కృష్ణ శనివారం శాలువాలు కప్పి సన్మానించారు. అక్క పెల్లి జనరల్ మహిళా స్థానం నుంచి పోటీ చేసిన హేమా హేమీలను మట్టి కరిపించి సర్పంచిగా గెలుపొందిన మాదాసు స్రవంతిని ఎజిపి పసుల కృష్ణతో పాటు మాజీ ప్రజాప్రతినిధులు పలువురు నాయకులు అభినందించారు.గ్రామ అభివృద్ధి కోసం అధికార కాంగ్రెస్ పార్టీతోనే మద్దత్తుగా ఉండాలని పలువురు ఆమేకు సూచించారు.ఈ కార్యక్రమంలో దుమాల మాజీ ఎంపీపీ బాలకిషన్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్రెడ్డి కదిరే శ్రీనివాస్ గౌడ్,ఆర్ఎంపి వైద్యులు చెట్కూరి బాలాగౌడ్,మొగుళ్ళ మధు యాదవ్,మానుక కుమార్‌యాదవ్, దేవరాజ్,తదితరులు పాల్గొని సర్పంచ్ స్రవంతి బాబును ఘనంగా సన్మానించారు,

# పెళ్లి వేడుకల్లో పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 27 :** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లోని ఎన్టిపిసికి చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ ఐఎన్‌టిసి నాయకుడు సయ్యద్ అహ్మద్ బాబా కుమారుడు సయ్యద్ ఫరహాన్ రిసెప్షన్ వేడుకల్లో రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు.ఎన్టిపిసిలోని శ్రీ లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో నాయకులు మహంకాళి స్వామి మారెల్లి రాజిరెడ్డి,పెద్దెల్లి ప్రకాష్,ప్రముఖ కోల్ కాంట్రాక్టర్ గఫార్, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు తాజుద్దీన్, సీనియర్ జర్నలిస్ట్ జబ్బార్ ఖాన్,ఫహీం సిద్ధిఖి,సయ్యద్ పాషా,అజర్ పాష, సయ్యద్ ఫైజాన్ ,సయ్యద్ అప్నాన్,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ జి త్రీ జిఎం సన్మానించిన నాయకులు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ డిసెంబర్ 27 :** సింగరేణిలో 40 సంవత్సరాల సుదీర్ఘకాలం మైనింగ్ అధికారిగా పనిచేస్తూ ఈ నెలాఖరున పదవీ విరమణ పొందుతున్న సింగరేణి రామగుండం ఏరియా3 జనరల్ మేనేజర్ యన్.సుధాకర్ రావు దంపతులను ఘనంగా సన్మానించి ఆత్మీయ వీడ్కోలు పలికిన ఓసీ1 ఉద్యోగులు.ఓసీ1 ప్రాజెక్టు అధికారి ప్రవీణ్‌వి ఫాటింగ్ గారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఓసి1 ఉద్యోగులు,అధికారుల సంఘం, ఏఐటీయూసీ,టీబీజీకేఎస్,అన్ని యూనియన్లతో పాటు ఐఎన్టియుసి శ్రేణులు కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి,సుధాకర్ రావు గారి సేవలను కొనియాడారు.గనిలో ఏ సమస్యకైనా వెంటనే స్పందించి,గని



అధికారుల ద్వారా వెంటనే పరిష్కరించడం,కాంటాక్ట్ అవుట్సోర్సింగ్, ఉద్యోగులకు ఉపాధి కల్పనలో సహాయ సహకారాలు అందించి, ఎవరికైనా ఇబ్బంది ఉన్నదని చెప్పితే నేనున్నానని ధైర్యం ఇస్తూ, మంచి మనసున్న అధికారిగా పేరు సంపాదించుకున్న అధికారి,తన ఉద్యోగ విరమణ ముందున్నదని తెలిసి ఏరియాలోని అన్ని సమస్యలను వెంటనే పరిష్కరించుటకు ముఖ్యంగా ఓసి1 భవిష్యత్తులో ఈసీ క్లియరెన్స్, కార్పొరేట్ లెవెల్‌లో ముఖ్య పనులన్నిటిని వెంటనే పూర్తవడానికి పట్టుదలతో,విశేషంగా కృషి చేశారని కొనియాడారు.వారి సతీమణి అలివేణి గారు సింగరేణి సేవా సమితి ద్వారా కుట్టు మిషన్,ఎంబ్రాయిడరీ శిక్షణ, సింగరేణి ప్రభావిత ప్రాంతాలలో మహిళలకు ఉపాధి కొరకు సహాయ సహకారాలు అందించిన దంపతులు ఆర్జీ3ని,సింగరేణి సంస్థను విడిపోతున్నందుకు బాధగా ఉన్నను, పదవి విరమణ తప్పదని, వారి శేష జీవితం ఆనందంగా ఉండాలని ఆకాంక్షిస్తూ వారికి ప్రత్యేక ధన్యవాదాలు,శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాలు, బొకేలతో,గజమాల,జ్ఞాపికలతో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇంచార్జి మేనేజర్ బైరి రమేష్, అధికారులు ఉదయ్ భాస్కర్, బొంకూరి మోహన్, సాయి స్వరూప్, ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ డిటిరావు, ఐఎన్టియూసి నాయకులు శ్రీనివాసరావు, జక్కుల దామోదర్ రావు, కిషన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కిషన్, సదానందం, జక్కుల చంద్రయ్య, ప్రవీణ్ రెడ్డి, నాగరాజు, నరేష్, శ్రీనివాస్, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# రజకులు రాజకీయంగా ముందుకు వెళ్లాలి

**-ఇటీవల ఎన్నికల్లో గెలిచిన వార్డు సభ్యులకు సన్మానంలో రజక సంఘం పెద్దపల్లి జిల్లా సమన్వయకర్త నాగెల్లి సాంబయ్య**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ డిసెంబర్ 27 :** రాజకీయంగా రజకులు చైతన్యవంతులై ముందుకు వెళ్లాలని పెద్దపల్లి జిల్లా రజక సంఘం సమన్వయకర్త నాగెల్లి సాంబయ్య అన్నారు. శనివారం ఇటీవల సర్పంచ్ ఎన్నికల్లో రజక సంఘం నాయకులు వార్డు సభ్యులుగా గెలిచిన వారికి రామగిరి మండల రజక సంఘం అధ్యక్షులు ధర్మల రాజయ్య ఆధ్వర్యంలో రామగిరి మండల కేంద్రంలోని ఏఐటీయూసీ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పెద్దపల్లి జిల్లా రజక సంఘం సమన్వయకర్త నాగెల్లి సాంబయ్య మాట్లాడుతూ, ఎన్నికలలో భాగంగా బ్యాలెట్ సిస్టం ద్వారా ఈరోజు మా రజక కుల బాంధవులైనటువంటి మాదాసి శ్రీనివాస్, బేగంపేట వార్డ్ మెంబర్ గా, అదే విధంగా పున్నం మనితేజ రత్నాపూర్ వార్డ్ మెంబర్ గా, అదే విధంగా నాగేపల్లి వార్డ్ మెంబర్ గా మైలారం అనిల్, అలాగే రాజబాబు అనే మిత్రుడు ముత్తారం మండలం పోతారం గ్రామానికి మెంబర్‌గా, గెలవడం పట్ల రజకకుల బంధువులందరికీ సంతోషమని, ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆయా గ్రామాల వార్డులలో రజకులను గుర్తించి వార్డ్ మెంబర్లుగా ఎన్నుకున్నందుకు ఆ గ్రామాల ప్రజలకు రామగిరి మండల రజక సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. అదేవిధంగా ముఖ్యంగా వార్డ్ మెంబర్లుగా ఎన్నికైన మా రజక కుల బాంధవులు వచ్చే ఐదు సంవత్సరాలలో గ్రామాలకు మంచి పనులు చేస్తూ, పేరు ప్రఖ్యాతులు గడించి మరింత ఉన్నతంగా ఎదిగి రాజకీయాలలో ఉన్నత పదవులు అధిరోహించలన్నారు. అనంతరం వార్డు సభ్యులను శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సెంటినరీ కాలనీ పట్టణ అధ్యక్షులు పున్నం సమ్మయ్య, రామగిరి మండల సలహాదారు కొలిపాక ఐలయ్య, సిఎన్సి ఉపాధ్యక్షులు చెలికట్ల మల్లేష్, రత్నాపూర్ గ్రామ రజక అధ్యక్షులు ధర్మల సంజీవ్ కుమార్, నాయకులు ధర్మల శంకర్, నల్లూరి లింగయ్య, ఏదుల సదయ్య,దురిశెట్టి రవీందర్, ధర్మల చిన్న భూమయ్య, దురిశెట్టి సాయి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనతో ప్రజలు విసుగు చెందారు

**-జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 27 :**

కాంగ్రెస్ పాలనతో ప్రజలు విసుగు చెందారని జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు. శనివారం సారంగాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మి, 50 మంది కార్యకర్తలు జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు విద్యాసాగర్రావు, మాజీ జడ్పి చైర్పర్సన్ దావ వసంత సురేష్ సమక్షంలో బిఆర్ఎస్లో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు. మాట్లాడుతూ రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలు విసుగు చెందారని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందన్నారు.మాజీ సీఎం కేసిఆర్ పాలనలో గ్రామాల,పట్టణాల అభివృద్ధికి పెద్దపీట వేశారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థుల గెలుపు కాంగ్రెస్ పార్టీకి చెంపపెట్టు అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు తేలు రాజు,సంతోస్, భారతి



చిరంజీవి,సత్యం రావు,రమణ,రాజేష్, మారు సాయిరెడ్డి, గంగారెడ్డి, వరప్రసాద్, భాస్కర్, మల్లేష్, జగన్, రమేష్, గంగాధర్, నర్సయ్య, తిరుపతి, జలంధర్,సుమన్ నాయక్,నరేష్, భాస్కర్ నాయక్,మహిళలు పాల్గొన్నారు.

## మల్లన్నపల్లి సర్పంచ్ ఔదార్యం



**చురకలు విలేఖరి వీణవంక డిసెంబర్ 27 :** వీణవంక మండలం మల్లన్నపల్లి గ్రామ సర్పంచ్ కలకొండ సరోజన మధుకర్ రెడ్డి ఔదార్యాన్ని చాటుకున్నారు. గ్రామంలో భాషవేన ఐలయ్య అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న సర్పంచ్..ఉపసర్పంచ్,వార్డు మెంబర్లతో కలిసి మృతిని కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపారు.దహన సంస్కారలకు రూ.5వేల సహాయం అందించారు.ఇటీవల గ్రామ సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.గ్రామంలో అనివార్యకారణాల వల్ల ఎవ్వరైనా మృతి చెందితే తమ పాలకవర్గం తరుపున దహన సంస్కారాలకు తమ వంతుగా సహాయం అందిస్తానని ప్రకటించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మండల రాజు,వార్డ్ మెంబర్లు మండల ప్రశాంత్, మోటిక జమున,కనావేనా ఐలయ్య,మండల గగన, ఉమ్మెత్తుల లత,గాజుల సదయ్య,గాజుల సతీష్,మండల గట్టయ్య,పోతరేణి రవి,కాగిత కొమరయ్య,మాజీ సర్పంచ్ బొబ్బల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## రొటీన్ మెడికల్ క్యాంప్‌లో విద్యార్థులకు వైద్య పరీక్షలు

**-విద్యార్థులకి సీజనల్ వ్యాధుల గురించి అవగాహన**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 27 :** ఎల్లారెడ్డిపేట మండలం దుమాల ఏకలవ్య గురుకుల హాస్టల్ లో ఎల్లారెడ్డిపేట మెడికల్ ఆఫీసర్ సరియా మేడం ఆధ్వర్యంలో శనివారం రొటీన్ మెడికల్ క్యాంప్ నిర్వహించారు. అందులో భాగంగా 32 విద్యార్థులకి వైద్య పరీక్షలు నిర్వహించి విద్యార్థులకి సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పించడం జరిగింది.వ్యాధుల రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు చల్లని పదార్థాలు మరియు పానీయాలు తీసుకోకూడదు అని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని సూచించడం జరిగింది. దగ్గు, జలుబు ఉన్న విద్యార్థులకి తగిన మందులు ఇవ్వడం జరిగింది.ఇందులో భాగంగా వైద్య సిబ్బంది ఎంఎల్ హెచ్ పి రేవతి,హెల్త్ అసిస్టెంట్ బాబు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్రూం ఇళ్లలో ప్రవేశాలకు గడువును పొడగించాలి

**-మాజీ కౌన్సిలర్ హన్మాండ్ల జయశ్రీ**



**చురకలు విలేకరి, జగిత్యాల, డిసెంబర్ 27 :** డబుల్ బెడ్రూం ఇళ్లలో ప్రవేశాలకు గడువును పొడగించాలని మాజీ కౌన్సిలర్ హన్మాండ్ల జయశ్రీ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు లేఖ రాశారు. శనివారం ఆమె మాట్లాడుతూ జగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలనీలో డబుల్ బెడ్రూం ఇండ్లు పొందిన లబ్దిదారులు డిసెంబర్ 31 లోపు ఇళ్లలోకి చేరాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారని, డిసెంబర్, జనవరి మాసాల్లో గృహ ప్రవేశాలకు మంచి రోజులు లేకపోవడంతో లబ్దిదారులు గృహ ప్రవేశాలు చేయడానికి ఆసక్తి చూపడం లేదని, ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకొని డబుల్ బెడ్రూం ఇళ్లలో ప్రవేశాలకు గడువును ఫిబ్రవరి వరకు పొడగించాలని కలెక్టర్ కు రాసిన లేఖలో పేర్కొన్నట్లు తెలిపారు.

# అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడేషన్లు మంజూరు చేయాలి

**-మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లక్కం మల్లేష్ యాదవ్**



**చురకలు విలేకరి,మెట్‌పల్లి, డిసెంబర్ 27 :** అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్లు మంజూరు చేయాలని మెట్పల్లి ప్రెస్ క్లబ్ టియుడబ్ల్యూజే హెచ్ 143 అధ్యక్షులు లక్కం మల్లేష్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ హెచ్ 143 రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ పిలుపు మేరకు శనివారం చలో జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి మెట్ పల్లి ప్రెస్ క్లబ్ నుండి జర్నలిస్టులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా అధ్యక్షులు లక్కం మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ గతంలో అల్లం నారాయణ మీడియా అకాడమీ చైర్మన్ గా ఉన్న కాలంలో రాష్ట్రంలో 23వేల మంది జర్నలిస్టులకు అక్రిడేషన్లు మంజూరు చేశారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రస్తుత మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస రెడ్డి తన ఇష్టానుసారంగా జర్నలిస్టులకు అన్యాయం చేకూర్చే విధంగా జీవో నెంబర్ 252 ను తీసుకువచ్చి మీడియా జర్నలిస్టులు, వర్కింగ్ జర్నలిస్టులు అని విభజించి అక్రిడేషన్లకు కోత విధించారని. మండిపడ్డారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి గతంలో కేటాయించిన అక్రిడేషన్ల విధానాన్ని అనుసరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కోరుకంటి విజయ్, జిల్లా జాయింట్ సెక్రెటరీ బెజ్జారపు నవీన్, జిల్లా కోశాధికారి ఏనుగందుల గోపి గౌడ్, మెట్ పల్లి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పుల్ల శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు బండారి శివకుమార్, కోశాధికారి దురిశెట్టి హరీష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రత్నాకర్, ముఖ్య సలహాదారులు మ్యాచారపు మారుతి, మనోహర్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టులకు నష్టం చేకూర్చే జీవో 252ను సవరించాలి

**-అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు అందించాలి**

**-జర్నలిస్టుల సంక్షేమంపై ప్రభుత్వ కాలయాపనను సహించబోము**

**-టి యు డబ్ల్యూ జె 143 జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా**

**-రాజన్న సిరిసిల్ల కలెక్టరేట్ ఎదుట 100 మంది జర్నలిస్టులతో భారీ నిరసన**



**చురకలు విలేఖరి,జగిత్యాల, డిసెంబర్,27 :** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారి నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీవో నంబర్ 252 జర్నలిస్టుల ప్రయోజనాలకు విఘాతం కలిగించేలా ఉందని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ టి యు డబ్ల్యూ జె హెచ్ 143 జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా ఆవేదన వ్యక్తం చేశారు.జీవోను నిరసిస్తూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ వద్ద చలో కలెక్టరేట్ ఎదుట భారీ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా టి.యు డబ్ల్యూ, జె యు జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా మాట్లాడుతూ, ప్రభుత్వం విధించిన కొత్త నిబంధనల వల్ల క్షేత్రస్థాయిలో పని చేస్తున్న మెజారిటీ జర్నలిస్టులు అక్రెడిటేషన్ కార్డులు పొందే అవకాశాన్ని కోల్పోతారన్నారు.జీవోను రూపొందించిన విధానం జర్నలిస్టుల హక్కులను, సంక్షేమాన్ని కాలరాయడమేనని లాయక్ పాషా మండిపడ్డారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో జర్నలిస్టులు తమ ప్రాణాలను,ఉద్యోగాలను పణంగా పెట్టి పోరాడారని,తెలంగాణ రాష్ట్ర సాధనలో ముఖ్య భూమికను పోషించిన జర్నలిస్టు సమాజంపై నేడు ప్రభుత్వం కక్ష గట్టడం సమంజసం కాదని వారు పేర్కొన్నారు.ప్రజా పాలన కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి జర్నలిస్టుల సంక్షేమం దృష్ట్యా ఈ జీవోను సవరించాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు దాటినప్పటికీ జర్నలిస్టుల సంక్షేమంపై ప్రభుత్వ కాలయాపన విధానం సరైంది కాదన్నారు.252 జీవోను సవరించాలి.జర్నలిస్టుల సంక్షేమం కోసం సత్వర చర్యలు తీసుకోని ఎడల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్‌ల నేతృత్వంలో భారీ ఆందోళన కార్యక్రమాలకు కార్యాచరణ రూపొందిస్తామని ఆయన హెచ్చరించారు.అనంతరం జిల్లా కలెక్టరేట్ అధికారికి వినతి పత్రం సమర్పించారు.కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే హెచ్ 143 ప్రధాన కార్యదర్శి సామల గట్టు,ఎలక్ట్రానిక్ మీడియా టెమ్జా అధ్యక్షులు ఇరుకుల ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్, గౌరవ సలహాదారులు రాపల్లి సంతోష్ వివిధ మండలాల ప్రెస్ క్లబ్ ల అధ్యక్షులు, కార్యదర్శులు,జిల్లా కార్యవర్గం, యూనియన్ నాయకులు, సుమారు 100కుపైగా జర్నలిస్టులు పాల్గొన్నారు.




# కమాన్‌పూర్ లైన్స్ క్లబ్ సేవలు భేష్




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 27 :**

కమాన్‌పూర్ లైన్స్ క్లబ్ సేవలు భేష్ అని లైన్స్ క్లబ్ గవర్నర్ కోదండరాం అన్నారు. శనివారం కమాన్ పూర్ ఆఫ్ లైన్స్ క్లబ్ స్పెషల్ బోర్డు మీటింగ్‌కు లైన్స్ క్లబ్ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి అధ్యక్షతన ముఖ్య అతిథులుగా గవర్నర్ కోదండరామ్ హాజరై మానవసేవే మాధవసేవ అన్నారు. కమాన్‌పూర్ లైన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని అన్నారు.లైన్స్ క్లబ్ ద్వారా మరిన్ని ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. కమాన్ పూర్ లైన్స్ క్లబ్ సేవలు అమోఘమని అన్ని విధాల ముందంజలో ఉందని ఆయన కితాబు పలికారు.కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్ కోఆర్డినేటర్ రామస్వామి కోఆర్డినేటర్ ఎన్ రమేష్ జి లక్ష్మణ్ లైన్స్ క్లబ్ సభ్యులు బోనాల వెంకటస్వామి మచ్చ గిరి రాము లయన్ జబ్బర్ ఖాన్ లయన్ చౌదవరపు లింగమూర్తి, ముకుంద రాజన్న, అగిచెట్టు చంద్రమౌళి లయన్ సొప్పరి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోదండరాం దంపతులను ఘనంగా సన్మానించారు.

## ఆలయ ఆరుగదుల

# అద్దెకు వేలం పాట


**చురకలు విలేకరి, రాయికల్, డిసెంబర్ 27 :** రాయికల్ పట్టణంలోని నాగారం శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయానికి చెందిన 6 గదులను వ్యాపార నిమిత్తం అద్దెకు ఇవ్వన్నట్లు ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్,ఈవో విక్రమ్ శనివారం ప్రకటనలో తెలిపారు. జనవరి 10 వ తేదీ ఉదయం 11 గంటలకు ఆలయ ప్రాంగణంలో జరిగే ఆరుగదుల అద్దె ఇచ్చేందుకు బహిరంగ వేలం నిర్వహించబడునని తెలిపారు. ఆసక్తి గల వారు దేవాలయ షాపు లీజు హక్కు పొందుటకు గాను బహిరంగ వేలములో పాల్గొనదలిచిన వారు 50వేల రూపాయల ధరావత్తు సొమ్ము కార్యనిర్వహణాధికారి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయము రాయికల్ పేరు న బ్యాంకు డి.డిని లేదా నగదును వేలము జరుగు సమయము లోపు చెల్లించాలని తెలిపారు. ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంకు అడ్వాన్స్ చెక్ తీసుకోని వేలంలో పాల్గొనాలని తెలిపారు.ఆరు (6) షాపులు నెల వారి కిరాయి చొప్పున కాలపరిమిత తేది 01-02-2026 నుండి 31-01-2029 వరకు మూడు సంవత్సరములు షాపులు అద్దెకు ఇవ్వబడునని తెలిపారు.

# విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయి



**చురకలు విలేకరి, రాయికల్, డిసెంబర్ 27 :** విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించే ఉద్దేశ్యంతో స్టూడెంట్ కౌన్సిల్ ఎన్నికలు నిర్వహించినట్లు కస్తూర్బా ప్రత్యేక అధికారి శోభారాణి అన్నారు. శనివారం రాయికల్ మండలం ఉప్పుమడుగు గ్రామంలోని కస్తూర్బా బాలికల పాఠశాల,కళాశాల స్థాయిలో స్టూడెంట్ కౌన్సిల్ ఎన్నికలు నిర్వహించారు. విద్యార్థులకు క్రమశిక్షణ,బాధ్యతలు,పరిచయాలు తెలిపేందుకు స్టూడెంట్ కౌన్సిల్ ఎన్నికలు ఎంతో దోహదపడతాయన్నారు.ఎన్నికలు హెడ్ గర్ల్,డి ప్యూటీ హెడ్ గర్ల్,స్పోర్ట్స్ కెప్టెన్,స్పోర్ట్స్ వైస్ కెప్టెన్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల మరమ్మత్తుల బిల్లులిప్పించండి



**చురకలు విలేకరి,మల్లాపూర్, డిసెంబర్ 27 :** మన ఊరు మన బడి పథకంలో భాగంగా పాఠశాలల్లో మరమ్మత్తులు,నూతన తరగతి గదులు నిర్మించిన బిల్లులు ఇవ్వకపోతే జనవరి 20న పాఠశాలలకు తాళాలు వేసి నిరసన వ్యక్తం చేస్తామంటూ కాంట్రాక్టర్ మల్లాపూర్ జెడ్పీపీఎస్ అధికారికి వినతిపత్రం అందజేశారు.కాంట్రాక్టర్ రంగు రామా గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం మల్లాపూర్ మండల కేంద్రంలోని జడ్పీపీస్ పాఠశాలలో మన ఊరు మనబడి పథకంలో భాగంగా గత మూడు సంవత్సరాల క్రితం పాఠశాలలు మరమ్మత్తులు,తరగతి గదులు నిర్మాణం చేశామని ఇప్పటి వరకు బిల్లులు మంజూరు చేయక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని జనవరి 10లోపు బిల్లులు మంజూరు చేయకపోతే జనవరి 20న పాఠశాలలకు తాళాలు వేసి నిరసన వ్యక్తం చేస్తామన్నారు.

# పేద ప్రజలకు సీ.ఎం.ఆర్.ఎఫ్ ఒక ఊరట

**-పెద్దపల్లి ప్రభుత్వ దవాఖానలో 24 గంటల అధునాతన వైద్య సేవలు**
**-ప్రభుత్వ దవాఖాన 50 పడకల నుండి 100 పడకలకు పెంపు**
**-ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులు పంపిణీలో రాష్ట్రంలో పెద్దపల్లి ప్రత్యేక స్థానం**
**-పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణ రావు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 27 :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్.కే గార్డెన్స్ లో శనివారం రోజున పెద్దపల్లి నియోజకవర్గనికి సంబంధించిన వివిధ గ్రామాలకు చెందిన 245 మంది సీ.ఎం.ఆర్.ఎఫ్ లబ్దిదారులకు 1,07,57,750/- (ఒక కోటి ఏడు లక్షల యాభై ఏడూ వేల ఏడువందల యాభై రూపాయలు) విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణా రావు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..పేద ప్రజల వైద్య ఖర్చులకు సీఎం రిలీఫ్ ఫండ్ అనేది ఊరట కలుగుతుందని అన్నారు. పేదల కోసం కడుపునిండా భోజనం చెయ్యాలనే సదుద్దేశంతో స్వర్గీయ ఎన్టీఆర్ 2 రూపాయలకే రేషన్ బియ్యం పంపిణీ పథకం ప్రవేశపెడితే ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ధనికులతో సమానంగా పేదలు సన్న బియ్యంతో భోజనం చెయ్యాలనే లక్ష్యంతో సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి దేశానికే ఆదర్శంగా నిలిచామన్నారు. అలాగే తాను గెలిచిన సంవత్సరం కాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో పెద్దపల్లి నియోజకవర్గానికి దాదాపు 1000 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు మంజూరు చేయడం మన అదృష్టమని, ప్రజల దీవెనలతో గెలిచిన తాను ప్రతిక్షణం ప్రజల సంక్షేమం కోసమే పని చేస్తున్నానని నియోజకవర్గంలో ఎక్కడ అవినీతి లేకుండా పాలన సాగిస్తున్నారని అన్నారు.రాష్ట్రంలోనే తొలి సారి ప్రతి రోజు ఒక్కో రకం రంగులతో కొన్ని బెడ్ షీట్ లను వినియోగించడం పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. ఈ విధానం వల్ల ప్రతిరోజు శుభ్రమైన బెడ్ షీట్లను గుర్తించ వచ్చన్నారు.అదేవిధంగా జిల్లా కేంద్రంలో 100 పడకల ఆసుపత్రి నూతన భవన నిర్మాణం శరవేగంగా సాగుతోందని చెప్పారు. గత నెలలో పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి రాష్ట్రంలోనే సేవల విషయంలో మొదటి స్థానంలో ఉందని అన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో కంటికి సంబంధించిన వైద్య సేవలు చేయడం జరుగుతుంది. నవజాతి శిశు కేంద్రం ద్వారా పుట్టిన పిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుంది. భవిష్యత్తులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సహకారంతో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకునే వారికి అన్ని రకాల సౌకర్యాలను తమ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేశామని ప్రజలందరూ స్వేచ్ఛగా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రభుత్వ ఆసుపత్రులపై దృష్టి సారించి వాటిని అభివృద్ధి పరుస్తున్నారని ప్రజలందరూ ప్రభుత్వ ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పెద్దపల్లి నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు అలాగే గత పది సంవత్సరాలు రేషన్ కార్డుల కోసం ఎదురు చూశారు. కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందని అలాగే దేశంలో ఎక్కడా లేనివిధంగా పేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, సన్న వడ్లకు ప్రభుత్వం రూ.500 బోనస్ అందిస్తుందని, గతం కంటే ఎక్కువగా పెట్టుబడి సహాయం రైతు భరోసా క్రింద రూ.12000 ఎకరానికి అందిస్తున్నామని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిధి రూ. 10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 లకు గ్యాస్ సిలిండర్, సన్న రకం బియ్యం సరఫరా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామని హామీ ఇచ్చారు. పెద్దపల్లి జిల్లాకు రూ.38 కోట్లు సన్న వడ్లకు బోనస్ ఇస్తే, కేవలం పెద్దపల్లి నియోజకవర్గ రైతులకు రూ. 31 కోట్లు బోనస్ చెల్లించామని పేర్కొన్నారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు మరియు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ జాతరకు సహకరించండి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 27 :** కమాన్‌పూర్ మండలం గుండారం గ్రామంలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతరకు సహకరించాలని ఆర్జీ 3జీఎం సుధాకర్ రావును సర్పంచ్ జంగిల్ పోచాలు సమ్మక్క సారలమ్మ కమిటీ చైర్మన్ పిడుగు శంకర్ లు కోరారు. శనివారం రామగిరి మండలం లోని సెంటినరీ కాలనీలో గల ఆర్జిత్రీక కార్యాలయంలో జిఎం సుధాకర్ రావుకు వినతిపత్రం అందజేశారు. జనవరి 27 నుండి జరిగే జాతరకు గాను అమ్మవార్ల గద్దెల చుట్టూ పైపులు ఇవ్వాలని,విద్యుత్ దీపాలను అందించాలని, వినతి పత్రం అందజేశారు. దీనికిగాను ఓసీపీ వన్ ప్రాజెక్టు అధికారి నుండి తీసుకోవాలని ఆయన ఉత్తరాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పిడుగు నరసయ్య సీనియర్ జర్నలిస్ట్ జబ్బర్ఖాన్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతన సర్పంచ్ మరియు సమ్మక జాతర చైర్మన్ తదితరులు ఆర్ జి త్రి జి ఎం ను శాలువాతో సత్కరించారు.

## గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు కీలకపాత్ర వహించాలి

**-రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (రామగిరి)డిసెంబర్ 27 :** గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు కీలకపాత్ర వహించాలి అని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు.శనివారం రోజున రామగిరి మండలం జల్లారం గ్రామ సర్పంచ్ గా నూతనంగా ఎన్నికైన తాండ్ర (జుల)యమునా శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి హైదరాబాదులోని సచివాలయంలో శ్రీధర్ బాబు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులే నేడు నూతన సర్పంచులు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని పేర్కొన్నారు.గ్రామాల అభివృద్ధిలో ప్రతి సర్పంచ్ తమ వంతుగా కీలకపాత్ర వహించి అభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గాదవేన రమేష్ యాదవ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోనేటి సత్యనారాయణ రామగిరి బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుంజపడుగు అరుణ్ కుమార్, సీనియర్ కార్యకర్త చిగురు నరసయ్య,కట్ట శ్యామ్, గట్టు సునీల్ గౌడ్, జూల సాగర్ ,చింతల శివ, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఆధ్వర్యంలో ముళ్ళపదలు తొలగింపు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 27 :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టి టి ఎస్ అంతర్గం గ్రామ సర్పంచ్ ఆంగోత్ రవి నాయక్ గ్రామ సరిహద్దు ప్రాంతమైనటు వంటి మూల మలుపు వద్ద చెట్లపొదల తో నిండి ఉన్న రహదారి ఇరువైపులా చెట్లపొదలను సర్పంచ్ రవి నాయక్ తొలగించడం జరిగింది.ఈ సందర్భం గానూతన సర్పంచ్ రవి నాయక్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి నా లక్ష్యం ప్రజాసేవకే అంకితం అంటూ ఆ ప్రధాన రహదారి నుండి ఇరువైపులా గ్రామాల నుండి మోటారు వాహనాలపై వచ్చేటువంటి ప్రయాణికులు మూల మలుపు వద్ద ఎదురెదురుగా వస్తున్నటు వంటి వాహనాలు కనబడకుండా చెట్ల పొదలతో రహదారి ఉండడంతో ప్రయాణికులకు ఇబ్బంది కలిగి ప్రమాదాలకు గురి కావడం జరుగు తుందని తెలుసుకున్న సర్పంచ్ రవి నాయక్ తాను సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన వెంటనే ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా ప్రమాదాలకు గురికాకుండా ఉండాలనే ఉద్దేశంతో మొట్టమొదటగా పక్కన ఉన్నటువంటి పెరిగినటువంటి చెట్ల పొదలను ప్రమాదాలకు గురికాకుండా తాను దగ్గర ఉండి సొంతగా తన సొంత ఖర్చులతో తన ట్రాక్టర్ తో తాను నడుపుతూ బ్లేడు ట్రాక్టర్ తో చెట్ల పొదలను తొలగించి ఆ ప్రధాన రహదారి నుంచి వచ్చేటువంటి చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రయాణి కులకు 2 వీలర్ త్రీ వీలర్ ఫోర్ వీలర్ మోటార్ వెహికల్ మీద వచ్చేటువంటి ప్రయాణికులకు డ్రైవర్లకు ఎలాంటి ప్రమాదాలకు గురికాకుండా చూడ డానికి తాను సొంతగా ఈ కార్యక్ర మాన్ని చేపట్టడం జరిగిందని సర్పంచ్ ఆంగోత్ రవి నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆంగోత్ రవి నాయక్, యువకులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా మాజీ జెడ్పిటిసి చీటీ జన్మదిన వేడుకలు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 27 :** ఎల్లారెడ్డిపేట మాజీ జెడ్పిటిసి లక్ష్మణ్ రావు జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వరుస కృష్ణహరి, ఉద్యమకారుడు, సర్పంచ్ అందే సుభాష్, ఎల్లారెడ్డిపేట సర్పంచ్ ఎలగందుల నరసింహులు, ఉప సర్పంచ్ బంధారపు బాల్ రెడ్డి, దేవుని గుట్ట తండా సర్పంచ్, గుంటపల్లి చెరువు తండా సర్పంచ్ తిరుపతి నాయక్, బాకూరు పల్లె తండ సర్పంచ్ రాజు నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ నేవూరి వెంకట నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు మీసం రాజం, పిల్లి కిషన్, గుండాడి వెంకట్ రెడ్డి,శంకర్ నాయక్, ఆకుల మురళి, అజ్జు, అల్లం శ్రీకాంత్, దోనుకుల కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రధాతపై నోరెత్తితే ప్రజలు సహించరు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ డిసెంబర్ 27 :** మంథని నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత శ్రీధర్ బాబు పై పుట్ట నోరు ఎత్తితే ప్రజలు సహించరని యూత్ కాంగ్రెస్ నాయకుడు యూసుఫ్ (లల్లు) హెచ్చరించారు.మంత్రి నియోజక వర్గం అభివృద్ధి కొరకు కోట్లాది రూపాయల నిధులు తీసుకొస్తున్న శ్రీధర్ బాబును మాటిమాటికి విమర్శిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.నాసిరకవు కట్టడాలు టిఆర్ఎస్ ప్రభుత్వం కట్టి అవి నాణ్యత లేక కూలిపోతే ఆ ఆరోపణలు మా నియోజకవర్గ ప్రధాన పై నెట్టడం ఎంతవరకు చదవమని ప్రశ్నించారు. అలాగే శ్రీపాదరావు విగ్రహం నుండి ఎఫ్సీఐ గేట్ వరకు 9 కోట్ల నిధులు విడుదల చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు.